




19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

శుక్రవారం 19 డిసెంబర్ 2025 పేజీలు 8


# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఒక పెద్ద స్కామ్





- దేశ చరిత్రలో ఇది అరుదైన ప్రజా ఉద్యమం
- ఆ కాలేజీల సిబ్బందికి ప్రభుత్వం రెండేళ్లు జీతం
- ఇది మరో స్కామ్...యథేచ్ఛగా దోచుకునే పర్వం
- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం
- కోర్టునూ ఆశ్రయిస్తాం.... కోరితే కోటి సంతకాలు చూపుతాం
- అప్పటికీ ప్రభుత్వం నిర్ణయం మార్చుకోకపోతే ఊర్కోబోం
- ఉచిత వైద్యం హక్కును కాపాడేందుకు యథావిధిగా ప్రజా ఉద్యమం కొనసాగిస్తాం
- మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ధ్వజం

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఒక పెద్ద స్కాం అని మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరోపించారు. చంద్రబాబు తన నిర్ణయం మార్చుకోకుంటే కోర్టును ఆశ్రయిస్తామన్నారాయన. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా సేకరించిన కోటి సంతకాల ప్రతులతో కూడిన 26 వాహనాలను లోక్‌భవన్‌కు తరలించగా, గవర్నర్ కార్యాలయ అధికారులు కె.రఘు ఎన్.వెంకటరామాంజనేయులు ఆ పత్రాలు పరిశీలించారు. వాటన్నింటినీ వైయస్ జగన్ తన భేటీలో గవర్నర్‌కు చూపారు. ఆ భేటీ కోసం తాడేపల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరిన వైయస్ జగన్ నేరుగా అంబేద్కర్ స్మృతివనం సందర్శించి నివాళులర్పించారు. అనంతరం పార్టీ నేతలు 40 మందితో కలిసి లోక్‌భవన్‌లో గవర్నర్ అబ్దుల్‌నజీర్‌తో భేటీ అయిన వైయస్ జగన్, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు 2

# బుసలు కొడుతున్న భూతం



సేల్ రిజిస్ట్రేషన్ దందా - కొంప ముంచుతుందా...

అప్పు బెత్తెడు...వడ్డీ బారెడు...

ఆందోళనలో బాధితులు... రోడ్డేకే పరిస్తితి

**తిరువూరు మేజర్ న్యూస్ :** సగటు మనిషి అవసరాలే సేల్ రిజిస్ట్రేషన్ ఫైనాన్సర్ల పాలిట వరంగా మారుతున్న పరిస్థితి సమాజంలో కొట్టొచ్చినట్టు కనపడుతుంది. అవసరం వచ్చిన సమయంలో ఆపద గట్టిక్కేందుకు సేల్ రిజిస్ట్రేషన్ చేసి తీసుకున్న డబ్బులకు వడ్డీలకు వడ్డీలు, చక్ర వడ్డీలు వేసి లక్షల్లో వసూలు చేస్తున్నారు కొంతమంది సేల్ రిజిస్ట్రేషన్ ఫైనాన్సర్లు. ఒకవేళ ఇదేమి అన్యాయమని అడిగితే సేల్ రిజిస్ట్రేషన్ చేశావు, ఇంట్లో అద్దెకు వుంటునట్టు అగ్రిమెంట్ రాశావు ఏమి చేసుకుంటావో చేసుకో అని నీతి తప్పి మాట్లాడుతున్న పరిస్థితులు ఇక్కడ కనబడుతున్నాయి. మనిషి రూపంలో ఉన్న ఈ కేటుగాళ్ల ఆగడాలకు హద్దు లేకుండా పోతుందన్న ప్రచారం తిరువూరు మండలంలో జోరుగా సాగుతుంది. తిరువూరులో కొంతమంది సేల్ రిజిస్ట్రేషన్ వడ్డీ వ్యాపారులు బాధితుల అవసరాలను ఆసరాగా చేసుకొని ఆస్తిని సేల్ రిజిస్ట్రేషన్ చేయించుకొని చివరకు బాధితులకు వార్నింగ్ లు ఇస్తున్నారని చర్చ జరుగుతుంది.

ఎప్పుడు పడితే అప్పుడు ఇంటికి వచ్చి పరువు తీస్తున్నారని, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని బాధితులు ఆవేదన వక్తంచేస్తున్నారు, స్త్రీలను గౌరవించే మన సమాజంలో అప్పు తీసుకున్నామన్న సాకుతో ఎవరితో ఎలా మాట్లాడాలో విచక్షణ లేకుండా ఇంట్లో వున్న మహిళలతో కూడా అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని బాధితులు ఆవేదన చెందుతున్నారని తెలుస్తుంది. మితిమీరిన ఆగడాల వలన ఇలాంటి వ్యాపారుల ఆకృత్యాలు తట్టుకోలేక గతంలో ఆత్మ హత్యలకు పాల్పడిన సంఘటనలు లేకపోలేదు, ఇలాంటి పరిస్థితులలో అధికారులు తమకు అండగా వుంటే ఎక్కువ సంఖ్యలో బాధితులు బైటికి వచ్చి తమ గోడు చెప్పుకునే పరిస్థితి కలుగుతుందని తెలియ వస్తుంది. తిరువూరు ప్రాంతంలో సేల్ రిజిస్ట్రేషన్ ఫైనాన్స్ దందా రోజు రోజుకూ విస్తరిస్తూ సామాన్య ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తోందన్న నానుడి, బెదిరింపులకు పాల్పడటం, అప్పు పేరుతో ఆస్తులు స్వాధీనం చేసుకోవడం వంటి అక్రమ చర్యలతో ఈ సేల్ రిజిస్ట్రేషన్ ఫైనాన్సర్లు మిగతా 2లో...



## అక్రమంగా పిల్లలను విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

- ఏకాలంలో రెండు ప్రదేశాలలో దాడులు 10 మంది అరెస్ట్
- ఐదుగురు పిల్లలు, 3 లక్షల 30 వేల రూపాయల నగదు స్వాధీనం
- నిందితులపై పిడి యాక్ట్ కేసులు నమోదు
- పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఏకకాలంలో రెండు ప్రదేశాలలో దాడులు చేసి అక్రమంగా పిల్లలను విక్రయిస్తున్న పదిమందిని అరెస్టు చేసినట్లు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు వెల్లడించారు. వారి వద్ద నుండి ఐదుగురు చంటి పిల్లలను మూడు లక్షల 30వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. మిగతా 7లో

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఒక పెద్ద స్కామ్



(మొదటిపేజీ తరువాయి)

వ్యతిరేకంగా పార్టీ చేపట్టిన ప్రజా ఉద్యమం, కోటి సంతకాల సేకరణను వివరించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి మందికి పైగా సంతకాలు చేసిన విషయాన్ని ప్రస్తావించిన ఆయన, ఆ ప్రజాగళాన్ని గవర్నర్‌కు వివరించారు. మెడికల్ కాలేజీల విషయంలో ప్రభుత్వం ఎలాగైనా తన నిర్ణయం మార్చుకునేలా చూడాలని, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకోవాలని వైయస్ జగన్, గవర్నర్ అబ్దుల్‌నజీర్‌కు విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు అన్ని వివరాలతో ఒక వినతిపత్రం సమర్పించారు. గవర్నర్ ను కలిసిన అనంతరం మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.... మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో చంద్రబాబు చేస్తున్న అన్యాయాన్ని గవర్నర్‌గారి దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా రాష్ట్ర ప్రజల ఆకాంక్షను కూడా ఆయనకు తెలియజేశామన్నారు. ఈరోజు ఒక చారిత్రక ఘట్టమని, ఏకంగా 1,04,11,136 సంతకాలు. దేశ చరిత్రలో కూడా ఇలాంటి ఉద్యమం జరిగి ఉండదేమోనని, గత అక్టోబరు 7న ప్రజా ఉద్యమ కార్యాచరణ ప్రకటించాం. ఆ తర్వాత అక్టోబరు 10 నుంచి ఈనెల 10 వరకు ప్రతి గ్రామం, పట్టణం, ప్రతి వార్డులో రచ్చబండ కార్యక్రమం ద్వారా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ.. వారిని ఉద్యమంలోకి తీసుకువచ్చాం. వాళ్ల సంతకాలు తీసుకున్నామన్నారు. నవంబర్ 12న ఒకసారి, మళ్లీ ఈనెల 10న మరోసారి అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ర్యాలీలు నిర్వహించామని, డిసెంబరు 10న ర్యాలీల తర్వాత కోటి సంతకాల పత్రాలను జిల్లా కేంద్రాలకు తరలించామన్నారు. అక్కడ డిసెంబరు 15న ర్యాలీలు నిర్వహించి, వాటిని ప్రజలకు చూపామని, ఆ తర్వాత వాటన్నింటినీ పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలించి, గవర్నర్ కి చూపించామని, ఆ విధంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రజల నిరసన, వారి మనోభావాలను గవర్నర్‌కి వివరించామన్నారు. అదేవిధంగా మనం తీసుకునే నిర్ణయాలు భవిష్యత్ తరాలకు ఎలాంటి ప్రభావం పడుతుందన్నది ఆలోచన చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం స్కూల్స్ ఎందుకు నడుపుతుంది? దేశంలో అన్ని చోట్ల స్కూళ్లు, ఆస్పత్రులు, ఆర్టీసీ బస్సులను ప్రభుత్వమే ఎందుకు నడుపుతుందో ఆలోచించారా? రాష్ట్ర ప్రభుత్వమే వీటిని నడపకపోతే పేద, మధ్య తరగతి వారు ప్రైవేటును ఆశ్రయించలేక నష్టపోతారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని ఒక బాధ్యతగా భావించి నిర్వహిస్తాయన్నారు. ఇలా అన్నీ ప్రైవేటీకరిస్తూ పోతే, దోపిడికి చెక్ పడదు. ప్రజా సేవలు పొందాలంటే ఆస్తులు అమ్ముకోవాల్సి వస్తుంది. కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఇన్‌పేషెంట్‌గా చేరాలంటే కనీసం రూ.5 వేలు ఛార్జ్ చేస్తారు. కనీస వసతుల రూమ్ కావాలంటే రోజుకు రూ.10 వేలు, ఐసీయూలో రోజుకు కనీసం రూ.50 వేలు చెల్లించాల్సి ఉంటుంది. అందుకే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయమన్నారు.

**మెడికల్ కాలేజీతో ఫ్రీగా అత్యుత్తమ వైద్య సేవలు:**

మా ప్రభుత్వ హయాంలో ప్రతి పార్లమెంటు నియోజకవర్గాన్ని జిల్లాగా చేయడంతో పాటు, ప్రతి జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీకి శ్రీకారం చుట్టాం. ఎక్కడైనా మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తే, అక్కడ టీచింగ్ ఆస్పత్రి అందుబాటులోకి వస్తుంది. అప్పుడు ఆ ఆస్పత్రిలో, మెడికల్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు, నర్సులు అందరూ అందుబాటులో ఉంటారు. దీంతో పేదలకు ఉచితంగా సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుతాయి. దాని వల్ల చుట్టుపక్కల ఉన్న ప్రైవేటు ఆస్పత్రులు ఇష్టం వచ్చినట్లు ఛార్జ్ చేయలేవు. మేము నాడు తలపెట్టిన 17 మెడికల్ కాలేజీలు ప్రారంభమైతే, మన పిల్లలకు మరిన్ని మెడికల్ సీట్లు అందుబాటులోకి వస్తాయి. దాని వల్ల వైద్య విద్య కోరుకునే పేద విద్యార్థులకు న్యాయం జరుగుతుంది.

**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ స్కామ్‌ల మయం**

కానీ, ఇప్పుడు చంద్రబాబు ఆ పని చేయకపోగా, కొత్త మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తూ స్కామ్‌లు చేస్తున్నారని, స్కామ్‌ల విషయంలో చంద్రబాబు నాలుగు అడుగులు ఎక్కువ వేస్తున్నారని, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఒక స్కామ్ అయితే, ఆ తర్వాత రెండేళ్ల పాటు, ఆ కాలేజీల సిబ్బందికి ప్రభుత్వం జీతాలు ఇవ్వడం మరో స్కామ్ అని అన్నారు. అంటే అక్కడున్న భూమి, భవనాలు, పని చేసే వారంతా ప్రభుత్వ ఉద్యోగులు. కానీ, నిర్వహణ మాత్రం ప్రైవేటువారిదని, అంటే ఖర్చు ప్రభుత్వానిది. సంపద ప్రైవేటువారికి. ఒక మెడికల్ కాలేజీలో జీతాలు ఏడాదికి కనీసం రూ.60 కోట్లు. రెండేళ్లకు రూ.120 కోట్లు. అంటే ఆ లెక్కన 10 మెడికల్ కాలేజీల సిబ్బందికి రెండేళ్లపాటు జీతంగా కనీసం రూ.1200 కోట్లు అవుతుంది. ఇలాంటి స్కామ్‌లు దేశంలో ఎక్కడా ఉండవన్నారు.

**నిధుల కొరత అనేది అబద్ధం**

మా హయంలో ప్రతి చోట 50 ఎకరాలు ఉండేలా 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టామని, వాటికి నాబార్డ్, ఇతర బ్యాంకులు, కేంద్ర ప్రభుత్వ నిధులు టైఅప్ చేశాం. వాటిలో 7 కాలేజీలు పూర్తి చేశామని, అవి ఇప్పుడు రన్నింగ్‌లో ఉన్నాయని, వాటి ద్వారా 800 మెడికల్ సీట్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. మిగిలిన కాలేజీలు పూర్తి చేసేందుకు ఐదేళ్లలో రూ.5 వేల కోట్లు అవసరమని, రూ.2 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఆ మాత్రం నిధులు ఖర్చు చేయలేదా? అని ప్రశ్నించారు. పోనీ మీరు ఖర్చు చేయలేకపోతే వదిలేయండి. మేం వచ్చాక వాటిని పూర్తి చేస్తాం. చంద్రబాబుకు గట్టిగా తగిలేట్టుగా గవర్నర్ దృష్టికి అన్ని విషయాలు తీసుకెళ్లామన్నారు. మెడికల్ కాలేజీలు పూర్తి చేస్తే, మాకు క్రెడిట్ దక్కుతుందన్న అక్కసుతో చంద్రబాబు పేదలకు నష్టం చేస్తున్నారని, మరోవైపు ప్రైవేటీకరణతో స్కామ్‌లు చేస్తున్నారని, నిజానికి ఆ మెడికల్ కాలేజీలన్నీ భవిష్యత్‌లో లక్ష కోట్ల ఆస్తి అవుతాయని, ఇంకా కొన్ని కోట్ల మందికి ఉచిత వైద్యం అందిస్తూ, వెల కట్టలేని సేవలందిస్తూ కోట్లాది మందికి వెలుగులు నింపుతాయన్నారు.

**అందుకే మా పోరాటం ఆపబోము**

మా ఈ పోరాటం ఇంతటితో ఆగదని, గవర్నర్ కి కోటి సంతకాలు చూపించామని, ఇక్కడి నుంచి రేపు కోర్టులో పిటిషన్ వేస్తామని, అక్కడ కూడా ఈ కోటి సంతకాలు చూపిస్తామని, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తామన్నారు. చంద్రబాబు తోలు మందం కాబట్టి ఆయన మారకపోవచ్చు కాబట్టి అందరూ కలిసి రావాలని, అందరం కలిసికట్టుగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకుందామని, మనం ఇప్పుడు ఆ పని చేయకపోతే, రేపొద్దున వైద్యం కోసం ఒక్కొక్కరు రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు చెల్లించాల్సి వస్తుందని మండిపడ్డారు. గవర్నర్ కానీ, మనసున్న ఏ వ్యక్తికి కానీ చంద్రబాబు చేసేది తప్పు అని అర్థమవుతుంది. ఇదే గవర్నర్‌గారి ఇంట్లో పని చేసే వ్యక్తులు మెడికల్ కాలేజీకి వెళ్తే ఉచితంగా వైద్యం అందుతుంది. గవర్నర్‌ది మంచి మనసు. ఆయన అన్నీ అర్థం చేసుకున్నారన్నారు.

**ఈ ప్రభుత్వంలో అన్నీ సున్నా**

మెడికల్ కాలేజీలను కాపాడుకునేందుకు ప్రతి ద్వారం తొక్కుతాం. కోర్టుల ద్వారా వీటిని అడ్డుకునే ప్రయత్నం చేస్తాం. ఇంకా ఉద్యమమూ కొనసాగుతుందన్నారు. ఎందుకంటే ఇది కచితంగా స్కామ్. అన్నీ ప్రభుత్వానివే. అప్పగించేది మాత్రం ప్రైవేటు వ్యక్తులకా? ఎన్నికల ముందు ఏం చెప్పారు? బిర్యానీ పెడతామని నమ్మించారు. కానీ, ఈరోజు అవేవీ లేవు. చదువుకుంటున్న పిల్లలకు ఫీజు రీయింబర్స్ లేదు. దాంతో వారు చదువులు మానేస్తున్నారు. ఆరోగ్యశ్రీ లేదు. నెట్‌వర్క్ ఆస్పత్రులకు బకాయిలు ఇవ్వడం లేదు. విశాఖలో మా హయాంలో రిషికొండపై రూ.230 కోట్లతో బ్రహ్మాండమైన బిల్డింగ్ నిర్మిస్తే, అది ఇప్పుడు నగరానికే తలమానికంగా ఉందని, అయినా దానిపై పిచ్చి విమర్శలు చేస్తున్నారని, విశాఖలో ఒకరోజు నిర్వహించిన యోగా డే కోసం అంత కంటే ఎక్కువే ఖర్చు చేశారు. మ్యాట్లు మొదలు మిగిలిన సామాగ్రి కొనుగోలులోనూ తీవ్ర అవినీతికి పాల్పడ్డారని వైయస్ జగన్ గుర్తు చేశారు.

# బుసలు కొడుతున్న భూతం

(మొదటిపేజీ తరువాయి)



ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. గతంలో వారి అవసరాలను బట్టి తమకున్న స్థిర, చర ఆస్తులను తనఖా పెట్టి అప్పు పొందేవారు. అది కాస్త రాను రాను సేల్ రిజిస్ట్రే షన్‌గా మారింది. ప్రస్తుత కాలంలో ఆస్తిని సేల్ రిజిస్ట్రే షన్ చేయించుకొని డబ్బులు అప్పుగా ఇవ్వడం జరుగుతుం ది. వారు అప్పు చెల్లించడంలో ఆలస్యం అయినా, వడ్డీలు చక్ర వడ్డీలు కట్టలేక పోయినా దీన్ని సాకుగా తీసుకొని విలువైన ఆస్తిని మింగేయాలని చూస్తున్నారని బాధితుల ఆవేదన. ఆస్తులను స్వాధీనం తీసుకోవడం కోసం ప్రయత్నాలు చేస్తూ ఇంటి పన్ను, కరెంట్ బిల్లు వారి ఆధీనంలోకి వచ్చేటట్టు ప్రయత్నాలు ముమ్మరం చేస్తారు. ఒకవేళ అది విలువైన ఆస్తి అయితే దాన్ని ఏ రీతిగా, అయినా కబ్జా, కైవసం చేసుకోవాలని ఆలోచనతో ఆస్తిని వేరే వాళ్లకి అమ్ముతున్నమని మీరు కాళ్ళీ చేయాలని బెదిరింపులకు పాల్పడుతున్న సంఘటనలు కూడా ఇక్కడ కనబడుతున్నాయని సంబంధిత బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్న పరిస్థితులు కనబడుతున్నాయి. ఆస్తిని సేల్ రిజిస్ట్రేషన్ చేసుకొని ఇబ్బంది పెడుతున్న ఫైనాన్షియర్లు బారిన పడిన బాధితుల పరిస్థితి అరణ్య రోదన అంతా ఇంతా కాదు. ఈ వేధింపులను తట్టుకోలేక అనేక కుటుంబాలు ఆర్థికంగా కుంగిపోతూ, మానసిక ఒత్తిడికి లోనవుతున్నాయి. కొందరు అయితే అప్పుల ఊబిలో నుంచి బయటపడలేక నిస్సహాయ స్థితిలో జీవనం సాగిస్తున్నారు.

బాధితుల ఇళ్ళకు జనాలను తీసుకు వెళ్ళి గొడవలకు దిగుతున్నారు. ఇలాంటి ఫైనాన్సర్ల దందాకు అడ్డుకట్ట లేకుండా పోతోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని అక్రమ సేల్ రిజిస్ట్రేషన్ ఫైనాన్సర్లపై తగిన సమాచారం చేపట్టి కఠినమైన చర్యలు తీసుకోవాలని, చట్టాలను కఠినంగా అమలు చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఈ అక్రమ దందా మరింత ముదిరి సామాజిక అశాంతికి దారితీసే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. సేల్ రిజిస్ట్రేషన్ దందా ఫైనాన్సర్ల అరాచకంపై అధికారులు ఎటువంటి చర్యలు చేపడతారో చూడాల్సిందే.

## అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు ఖచ్చితంగా పాటించాలి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు ఖచ్చితంగా పాటించాలని విజయవాడ నగరపాలక సంస్థ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాలాద్రి. కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు గురువారం ఉదయం వి ఎస్ఎన్ మాల్, వాల్ట్ పబ్ గాయత్రీ నగర్ లో ఆకస్మికంగా తని ఖీ నిర్వహించారు. విఎస్ఎన్ మాల్, వాల్ట్ పబ్ లను క్షేత్రస్థాయిలో పరి శీలించి వారికి అగ్నిప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యల సామాగ్రి ఉందా లేదా అని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాటి విని యోగం తెలుసా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అగ్ని ప్రమాదం జరగ కుండా తీసుకోవాల్సిన నివారణ జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించ డమే కాకుండా వారిచే వారి పరికరాలను ఎలా ఉపయోగించాలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పాలనకు ప్రజాదర్బార్ నిదర్శనం

**విజయవాడ పశ్చిమ, మేజర్ న్యూస్ :** ఎన్డీయే కూటమి ప్రభుత్వ ప్రజాస్వామ్య పాలనకు ప్రజాదర్బార్ నిదర్శనం.. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం జరగకూడదనే ఉద్దేశ్యంతో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న అన్నారు. పశ్చిమ నియోజకవర్గం 34వ డివిజన్ లో కేదారేశ్వరపేట మసీద్ సెంటర్ 4వ లైన్ లో ఎంపీ కేశినేని శివనాథ్ ఆదేశాల మేరకు గురువారం ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో కలిసి పశ్చిమ నియోజకవర్గ టిడిపి నాయకులు ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ ప్రజాదర్బార్ కి అధిక సంఖ్యలో ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు తరలిరావటం జరిగింది. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమం డివిజన్ అధ్యక్షుడు అడ్డూరి కొండలరావు అధ్యక్షతన జరిగింది. టిడిపి నాయకులు ప్రజలతో స్వయంగా మాట్లాడి వారి నుంచి ఆర్జీలు స్వీకరించారు. ప్రతి అర్జీపై సంబంధిత శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు కొన్ని అర్జీలను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ ప్రజా దర్బార్ లో రేషన్ కార్డ్ మ్యాపింగ్, కొత్త రేషన్ కార్డ్, టిడ్కో ఇళ్లు, ఇంటి స్థలాలు, వితంతు, ఒంటరి మహిళల పెన్షన్లు, దివ్యాంగుల పెన్షన్లు, ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ సమస్యలు, సీనియర్ సిటిజన్ సమస్యలపై ప్రజలు ఎక్కువగా ఆర్జీలు పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో 34వ డివిజన్ కార్యదర్శి ఆకుల తన్వి, టిడిపి సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టేటి హనుమంతురావు, 34వ డివిజన్ బిజెపి అధ్యక్షుడు వెంకటేష్, ప్రభుత్వ శాఖల నుంచి సివిల్ సప్లయ్స్ ఎ.ఎస్.వో, టిడ్కో జె.వో, సచివాలయ సిబ్బంది, పోలీస్ విభాగ సిబ్బంది, హెల్త్ , ఎలక్ట్రిక్ , కార్పొరేషన్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు

భారతీయ మెడ్‌టెక్ స్టార్టప్ స్వదేశీ సర్జికల్ రోబోట్ ఎస్ఎస్ఐఐ మంత్ర కోసం..

# ఎఫ్ డీ ఏ 510(కె) దరఖాస్తు దాఖలు



## గ్లోబల్ వేదికపై స్వదేశీ మెడ్‌టెక్‌కు భారీ ముందడుగు

**విజయవాడ, డిసెంబర్ 18, మేజర్ న్యూస్ :** ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్ ఇంక్ భారతదేశానికి చెందిన స్వదేశీ సర్జికల్ రోబోటిక్స్ రంగంలో అగ్రగామి సంస్థ ఒక చారిత్రక మైలురాయిని ప్రకటించింది. సంస్థ తన నెక్స్ట్-జెనరేషన్ ఎస్ఎస్ఐ మంత్ర సర్జికల్ రోబోటిక్ సిస్టమ్ కోసం అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ వద్ద 510(కె) ప్రీ-మార్కెట్ నోటిఫికేషన్ దాఖలు చేసింది. ఈ దరఖాస్తు 5వ తేదీన డిసెంబర్ 2025న పూర్తయింది. ఇందులో జనరల్ సర్జరీ, యూరాలజీ, కొలొరెక్టల్, గైనకాలజీ, కార్డియాక్ వంటి అధిక డిమాండ్ ఉన్న సర్జికల్ స్పెషాల్టీలు ఉన్నాయి. ఇది భారతదేశంలో అభివృద్ధి చేసిన సర్జికల్ రోబోటిక్ ప్లాట్‌ఫామ్ ఒకటి ఇప్పటివరకు చేపట్టిన అత్యంత ముఖ్యమైన అంతర్జాతీయ నియంత్రణ చర్యలలో ఒకటిగా నిలుస్తోంది. దీని ద్వారా ఇప్పటివరకు అంతర్జాతీయ సంస్థల ఆధిపత్యంలో ఉన్న ఈ రంగంలో భారత్‌కు ప్రముఖ స్థానం లభిస్తోంది. ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ వ్యవస్థాపకుడు, చైర్మన్, సీఈఓ డాక్టర్ సుధీర్ శ్రీవాస్తవ మాట్లాడుతూ ఎఫ్‌డీఏ కు 510(కె) నోటిఫికేషన్ సమర్పించడం ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ కే కాదు, అధునాతన వైద్య సాంకేతికతల రంగంలో భారత్ గ్లోబల్ నాయకత్వంగా ఎదుగుతున్న దిశలో కూడా ఒక నిర్ణాయక చర్య అన్నారు. ఎస్ఎస్ మంత్రను చవకగా, అందుబాటులో ఉండేలా, సాంకేతికంగా ప్రత్యేకతతో రూపకల్పన చేశామన్నారు. వివిధ భౌగోళిక ప్రాంతాల్లో దీని నిరూపిత పని తీరు దాని సామర్థ్యాన్ని స్పష్టంగా చూపిస్తోందని చెప్పారు. ముఖ్యంగా వెనుకబడిన వర్గాలకు సేవలందించే ఆసుపత్రులకు ఇది ప్రపంచ స్థాయి, తక్కువ ఖర్చుతో కూడిన పరిష్కారంగా ఎంతో లాభదాయకంగా ఉంటుందని విశ్వసిస్తున్నామన్నారు. ఎఫ్ డిఎతో జరిగిన ప్రీ-సబ్మిషన్ సమావేశాలు, సవివర చర్చల అనంతరం, సంస్థ డిఇ నోవో అభ్యర్థనకు బదులుగా 510(కె) మార్గాన్ని ఎంచుకుంది. దీనివల్ల తులనాత్మకంగా వేగవంతమైన, సమర్థవంతమైన అనుమతి ప్రక్రియ ప్రయోజనం పొందవచ్చు. ఎఫ్ డిఎ ప్రకారం 510(కె) దరఖాస్తుల లక్ష్య సమీక్ష కాలం 90 రోజులు కాగా, మొత్తం సమీక్ష కాలం మారవచ్చు. ఇదే సమయంలో, ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ యూరోపియన్ యూనియన్‌లో సిఇ మార్కింగ్ దిశగా కూడా ముందుకు సాగుతోంది. ఇది 2026 మొదటి అర్ధభాగంలో లభించే అవకాశం ఉంది. దీనితో "మేడ్-ఇన్-ఇండియా" ప్లాట్‌ఫామ్ గ్లోబల్ ఉనికి మరింత వేగంగా విస్తరించనుంది.

**30 నవంబర్ 2025 నాటికి, ఎస్ఎస్ఐ మంత్రంసాధించిన విజయాలు:**

- ఎనిమిది దేశాల్లో 138 సిస్టమ్‌ల స్థాపన
- 137 ఆసుపత్రుల్లో క్రియాశీల వినియోగం
- 7,300కు పైగా సర్జికల్ విధులు, వీటిలో 88 టెలీ-సర్జరీలు
- 390 కార్డియాక్ సర్జరీలు – రోబోటిక్ సర్జరీలో అత్యంత సాంకేతికంగా సవాలుగా భావించబడే విభాగాల్లో ఒకటి

ఎస్ఎస్ఐ మంత్రకు లభిస్తున్న స్వీకృతి, దాని పనితీరు స్వదేశీ భారతీయ మెడికల్ రోబోటిక్స్ ఎకోసిస్టమ్‌పై పెరుగుతున్న గ్లోబల్ విశ్వాసాన్ని ప్రతిబింబిస్తూ, భారత మెడ్‌టెక్ పరిశ్రమకు ఇది ఒక కీలక మలుపు అని స్పష్టంగా సూచిస్తోంది.

## పండుగ సీజన్‌లో ఫ్లిప్‌కార్ట్ ఇయర్ ఆన్ ఇయర్ 24 శాతం వృద్ధి




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశపు స్వదేశీ ఇ-కామర్స్ మార్కెట్ ప్లేస్ ఫ్లిప్‌కార్ట్, తమ 2025 పండుగ సీజన్ కు సంబంధించి కీలక మైలురాళ్లను ప్రకటించింది. వ్యాప్తి, వేగం, సామాజిక ప్రభావాన్ని ఇది వెల్లడి చేసింది. దాని బలమైన లాజిస్టిక్స్ నెట్‌వర్క్ ద్వారా శక్తిని పొందిన బిగ్ బిలియన్ డేస్ రికార్డు వాల్యూమ్‌లను ఫుల్‌ఫిల్ చేసింది. దాదాపు తక్షణ డెలివరీలను సాధ్యం చేసింది. దాని ప్రాంతీయ కార్యకలాపాలను గణనీయంగా విస్తరించింది. దాదాపు 4 లక్షలకు పైగా సీజనల్ ఉద్యోగ అవకాశాలు సృష్టించబడ్డాయి. ఒకే రోజు, మరుసటి రోజు డెలివరీల్లో 44 శాతం వృద్ధి, టైర్ 2-3 నగరాల నుండి పెరిగిన డిమాండ్‌తో, ఫ్లిప్‌కార్ట్ సరఫరా చైన్ భారత దేశ పండుగ మూమెంటంలో సాంకేతికత, ప్రజలను కేంద్రంగా ఉంచింది.

## రోడ్లను పరిశీలిస్తున్న చీఫ్ ఇంజనీర్



మొవ్వ మేజర్ న్యూస్: మండలంలో జరుగుతున్న రెండు రహదారుల పనులను గురువారం సాయంత్రం రోడ్లు భవనాలశాఖ చీఫ్ ఇంజనీర్ వి.కే విజయశ్రీసిబ్బందితో కలిసి పరిశీలించారు. స్టేట్ హైవేనిధులు3.5 కోట్ల రూపాయలతో కొనసాగుతున్నఅయ్యంకి అడ్డరోడ్డు నుంచి మొవ్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు 2.7 కిలోమీటర్ల నిడివి గల రహదారి పనులను, నాబార్డ్ నిధులు 2.50 కోట్ల రూపాయలతో నిర్వహిస్తున్న కోసూరు నుంచి పెదముత్తేవి మీదుగా కొండవరం వెళ్లే 5. 52 కిలోమీటర్ల రహదారి పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. చీఫ్ ఇంజనీర్ తో పాటు.ఎస్.ఇ జీవి భాస్కరరావు,ఇ. ఇ లోకేశ్వరరావు,డి.ఇ.ఇ. సంగీత, ఏ.ఇ.ఇ పి.సురేష్ బాబు పాల్గొన్నారు.

# 17వ గ్రాండ్ క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యేకు టీఎస్ఆర్ ఆహ్వానం

## ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, యువ నేత వెంకట్రామ్‌లకు ఆహ్వాన పత్రాలు అందజేసిన టిఎస్ఆర్

**కోడూరు మేజర్ న్యూస్ :** టీఎస్ఆర్ గ్రూప్ చైర్మన్, టీఎస్ఆర్ మినిస్ట్రీస్ అధినేత తిరుపతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీన కోడూరులోని ఐదవ వార్డులో జరుగుతున్న 17వ మెగా గ్రాండ్ క్రిస్మస్ వేడుకలకు అవనిగడ్డ శాసనసభ్యులు, శాసనసభ ఎథిక్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ మండలి బుద్ధప్రసాద్, యువ నేత మండలి వెంకట్రామ్ లను తిరుపతి శ్రీనివాసరావు ఆహ్వానించారు. గురువారం అవనిగడ్డలోని మండలి బుద్ధ ప్రసాద్ కార్యాలయంలో ఆయనను తిరుపతి శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలుసుకొని ఈనెల 25వ తేదీన కోడూరులో జరిగే క్రిస్మస్ వేడుకలకు ఆహ్వాన పత్రాలను అందజేశారు. 17వ గ్రాండ్ క్రిస్మస్ సందర్భంగా 17,000 మందికి ఆత్మీయ విందు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రాండ్ క్రిస్మస్ కార్యక్రమంలో చేపడుతున్న ఈ వివిధ కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదుకు తిరుపతి శ్రీనివాసరావు వివరించారు.



# సిమెంట్ తయారీదారుల సంఘం (సీఎంఏ) నూతన అధ్యక్షునిగా పార్థ్ జిందాల్





**విజయవాడ మేజర్ న్యూస్ :** సిమెంట్ తయారీదారుల సంఘం (సిమెంట్ మాన్యుఫ్యాక్చరర్ అసోసియేషన్ సీఎంఏ) నూతన అధ్యక్షునిగా భారతదేశంలోని ప్రముఖ సిమెంట్ తయారీ సంస్థ జేఎస్ డబ్ల్యు సిమెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పార్థ్ జిందాల్‌ను ఎన్నుకున్నట్టు ఆ అసోసియేషన్ ప్రతినిధులు వెల్లడించారు. అదే విధంగా సీఎంఏ ఉపాధ్యక్షుడిగా జెకె సిమెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాఘవపత్ సింఘానియా ను ఎన్నుకున్నట్టు చెప్పారు. ఈ మేరకు గురువారం జరిగిన సీఎంఏ వార్షిక జనరల్ బాడీ సమావేశంలో వీరిద్దరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు. సీఎంఏ చరిత్రలో తొలిసారిగా, అసోసియేషన్ యువ తరానికి చెందిన ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ నేతృత్వంలో నడుస్తుందని, దీని డైనమిక్ ఔట్‌లుక్, ఫార్వర్డ్ లుకింగ్ ఆలోచనలు సీఎంఏ, దాని సుస్థిరత ఎజెండాను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. నూతన అధ్యక్షునిగా ఎన్నికైన భారతీయ సిమెంట్ పరిశ్రమ ఎదుర్కొంటున్న కీలక సవాళ్లను పరిష్కరించడానికి కొత్త శక్తిని, దృక్పథాన్ని తీసుకురావడానికి నూతన కార్యవర్గం నాయకత్వంలో తామంతా పనిచేస్తామని వెల్లడించారు. అధ్యక్షుడిగా తన పాత్రలో జిందాల్ సీఎంఏ యొక్క పాలసీ ఎజెండాను పాలసీ రూపకర్తలు, రెగ్యులేటర్లు, ఇతర వాటాదారులతో నడిపించడానికి బాధ్యత వహిస్తారు, స్థిరమైన ఉత్పాదక పద్ధతులు, శక్తి పరివర్తన (డీకార్బనైజేషన్), లాజిస్టిక్స్ ఆప్టిమైజేషన్, సీఎంఏ ఇండస్ట్రీలో సామూహిక స్వరం, ప్రాధాన్యతలను ప్రదర్శించడం. మెంబర్‌షిప్ బేస్‌ను విస్తరించడం కూడా కీలకమైన ప్రాధాన్యతగా ఉంటుంది. తన ఎన్నికపై, సిమెంట్ తయారీదారుల సంఘం (సీ ఎం ఏ) అధ్యక్షుడు పార్థ్ జిందాల్ మాట్లాడుతూ, అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించడం నాకు సంతోషంగా ఉంది.సిమెంట్ పరిశ్రమ ప్రస్తుతం సుస్థిరత ఆవశ్యకాలతో వేగవంతమైన మౌలిక సదుపాయాల వృద్ధిని సాగిస్తోంది. నా దృష్టి కేంద్ర, రాష్ట్ర స్థాయిలో విధాన నిర్ణేతలతో లోతైన సహకారాన్ని పెంపొందించుకోవడం, భారతదేశ దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాలకు దాని సహకారంలో స్థిరంగా ఉంటూనే భారతీయ సిమెంట్ పరిశ్రమ ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వాన్ని కలిగి ఉండేలా చూసుకోవడంపైనే ఉంటుంది అని చెప్పారు.సిమెంట్ తయారీదారుల సంఘం (సీ ఎం ఏ) వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రాఘవపత్ సింఘానియా మాట్లాడుతూ, "సిమెంట్ తయారీదారుల సంఘం వైస్ ప్రెసిడెంట్ బాధ్యతలను స్వీకరించడం నాకు గౌరవంగా ఉంది. సుస్థిరత, ఆవిష్కరణ, పోటీతత్వం సమష్టిగా పురోగమించాల్సిన కీలకమైన దశలో భారత సిమెంట్ పరిశ్రమ నిలుస్తోంది. సీ ఎం ఎ 2070 నాటికి నికర జీరోగా ఉండాలనే భారత ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా ఉందన్నారు. చర్య కోసం మా పాలసీ ఎజెండాను ముందుకు తీసుకెళ్లడానికి, భారతదేశ వృద్ధి, దేశ నిర్మాణానికి మా నిరంతర భాగస్వామ్యాన్ని కొనసాగించడానికి సీ ఎం ఎ సభ్య సంస్థలతో కలిసి పనిచేయడానికి నేను ఎదురుచూస్తున్నాను అని అన్నారు.

## పోస్టర్ ప్రజెంటేషన్



**మొవ్వ మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన మొవ్వ వి.ఎస్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పి.జి కళాశాల కామర్స్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. మాధవి అధ్యక్షతన కళాశాల కామర్స్ విభాగం వినియోగదారుల ప్రోగ్రామ్స్ కన్వీనర్ జి. కరుణశ్రీ, కామర్స్ విభాగాధిపతి బి. శివ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పోస్టర్ ప్రజెంటేషన్ గురువారం నిర్వహించడం జరిగింది. విద్యార్థిని, విద్యార్థులు తయారుచేసిన పోస్టర్లలో ముఖ్యంగా వస్తు మార్కెటింగ్ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి నాణ్యత ప్రమాణాలు పాటించడానికి కొరకు సమాజంలో తగినటువంటి అవగాహన కల్పించుకోవాల్సిన విషయాలన్నిటిని ఆ పోస్టర్లు వివరించడం జరిగిందని తెలిపారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రోగ్రాం ముగింపు రోజున ఇవ్వడం జరుగుతుందని ఎస్ మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్జిలుగా తెలుగు లెక్చరర్ జగదాంబిక, డాక్టర్ ఎం సుందర రావు, డాక్టర్ కే వెంకటేశ్వర్లు, కళాశాల వినియోగదారుల క్లబ్బు కన్వీనర్ డాక్టర్ సిహెచ్ కుమార్ అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబుకి ఎకనామిక్ టైమ్స్ అవార్డు గర్వకారణం

**మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి 'ది ఎకనామిక్ టైమ్స్' ప్రతిష్టాత్మకమైన 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ – 2025' అవార్డును ప్రకటించడం గర్వకారణమని మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ అన్నారు. గురువారం కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ గత 18 నెలల్లో రాష్ట్రా నికి దాదాపు రూ.10.7 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను ఆకర్షించి రికార్డు సృష్టించారని హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి రాష్ట్రానికి నిజమైన సీఈఓ పాలనలో వేగం, పారదర్శకత, టెక్నాలజీని జోడించి ఒరిజినల్ సీఈఓ ముఖ్యమంత్రిగా తన ప్రత్యేకతను మరోసారి చాటుకున్నారని తెలిపారు. రాష్ట్ర రాజధాని నగరంగా అభివృద్ధి చెందుతున్న అమరావతిని ఉద్యోగాల కల్పనకు నిలయంగా మార్చడమే లక్ష్యంగా ఆయన సాగిస్తున్న ప్రస్థానానికి దక్కిన గౌరవంగా ఈ అవార్డు నిలుస్తుందన్నారు. ఈ అవార్డు ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి, అభివృద్ధికి దక్కిన గుర్తింపుగా, తెలుగు ప్రజలకు, తెలుగుజాతికి దక్కిన గౌరవంగా నిలుస్తుందని వేదవ్యాస్ తెలిపారు.

## చంద్రబాబుకి అవార్డు రాష్ట్ర ప్రజలకి గర్వకారణం


**గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**



**గన్నవరం, డిసెంబర్ 18, మేజర్ న్యూస్ :** ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎకనామిక్ టైమ్స్ ప్రతిష్టాత్మకమైన బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్– 2025 అవార్డు ప్రకటించడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ అస్తవ్యస్త పాలనలో అన్ని రంగాలలో వెనుకబడిపోయిన రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమపాళ్లలో అమలు చేస్తూ ముందుకు తీసుకెళుతున్న ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ప్రపంచ స్థాయి నాయకుడని కొనియాడారు. పారిశ్రామిక అభివృద్ధిలో అట్టడుగు చేరిన రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు తన పాలనా దక్షతతో పారిశ్రామికంగా పరుగులు పెట్టిస్తున్నారని ప్రశంసించారు. తన 18 నెలల పాలనలో రాష్ట్రానికి రూ. 10.70 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చి అటు పారిశ్రామికంగా అభివృద్ధి చేయడంతో పాటు ఇటు నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాదును అభివృద్ధి చేసిన చంద్రబాబునాయుడు ఇప్పుడు మన రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో అగ్రస్థానంలో నిలబెడతారనటం అతిశయోక్తి కాదన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్రాన్ని ఐటి రంగంలో అగ్ర పధాన నిలబెట్టేందుకు కృషి చేస్తున్న మంత్రి నారా లోకేష్ లకు రాష్ట్ర ప్రజలందరూ అండగా ఉండాలని యార్లగడ్డ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి అభినందనలు తెలియజేశారు.

## చంద్రబాబుకు ఎకనామిక్ టైమ్స్ అవార్డు గర్వకారణం

**ఎమ్మెల్యే మండలి**



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు 'ది ఎకనామిక్ టైమ్స్' ప్రతిష్టాత్మకమైన 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ – 2025' అవార్డును ప్రకటించడం గర్వకారణమని ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ గత 18 నెలల్లో రాష్ట్రానికి దాదాపు రూ.10.7 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను ఆకర్షించి రికార్డు సృష్టించారని హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రానికి నిజమైన సీఈఓ పాలనలో వేగం, పారదర్శకత, టెక్నాలజీని జోడించి ఒరిజినల్ సీఈఓ ముఖ్యమంత్రిగా తన ప్రత్యేకతను మరోసారి చాటుకున్నారని తెలిపారు. రాష్ట్ర రాజధాని నగరంగా అభివృద్ధి చెందుతున్న అమరావతిని ఉద్యోగాల కల్పనకు నిలయంగా మార్చడమే లక్ష్యంగా ఆయన సాగిస్తున్న ప్రస్థానానికి దక్కిన గౌరవంగా ఈ అవార్డు నిలుస్తుందన్నారు. ఈ అవార్డుఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి, అభివృద్ధికి దక్కిన గుర్తింపుగా, తెలుగు ప్రజలకు, తెలుగుజాతికి దక్కిన గౌరవంగా నిలుస్తుందని బుద్ధప్రసాద్ తెలిపారు.

# పథకాలతో మంచి ఫలితాలు సాధించిన లబ్ధిదారుల విజయ గాథలను సేకరించాలి

**సంయుక్త కలెక్టర్ ఎం. నవీన్**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రభుత్వ పథకాలతో మంచి ఫలితాలు సాధించిన లబ్ధిదారుల విజయ గాథలను సేకరించాలని సంయుక్త కలెక్టర్ ఎం. నవీన్ జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర సచివాలయంలోనీ 5 వ బ్లాక్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రివర్గ సహచరులు, కార్యదర్శులు, అధిపతులతో కలిసి రెండవ రోజు జిల్లా కలెక్టర్లతో కాన్ఫరెన్స్ నిర్వహించి స్వర్ణాంధ్ర 2047 పది సూత్రాలు, రహదారి భద్రత, శాంతిభద్రతలు తదితర అంశాలపై సుదీర్ఘంగా దిశా నిర్దేశం చేశారు. ఈ కాన్ఫరెన్స్లో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్ జిల్లా కలెక్టరేట్ వీసీ హాల్ నుంచి పాల్గొన్నారు. అనంతరం సంయుక్త కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా మంచి ఫలితాలు సాధించిన లబ్ధిదారుల విజయ గాథలను, మంచి విధానాలకు సంబంధించిన వివరాలను సిద్ధం చేయాలన్నారు. త్వరలో జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులందరితో సమావేశం నిర్వహించి సమీక్షిస్తారన్నారు. కలెక్టర్ల కాన్ఫరెన్స్లో ఇతర జిల్లాల కలెక్టర్లు అమలు చేస్తున్న మంచి విధానాలను జిల్లాకు వర్తించే అంశాల పైన కృష్ణాజిల్లాలో కూడా అనుసరించేందుకు ఒక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకుని రావాలన్నారు. జిల్లాలో డిఆర్డిఏ ద్వారా స్వయం సహాయ సంఘాల మహిళలు గుర్రపుడెక్కతో తయారు చేస్తున్న అల్లికల బుట్టలు తదితర వస్తువులకు సంబంధించి, డ్వామా ఆధ్వర్యంలో రైతులు సేంద్రియ వ్యవసాయంతో పండిస్తున్న ఉత్పత్తులు, విద్యాశాఖ ద్వారా పాఠశాలలలో పెరటి తోటల కిచెన్ గార్డెన్స్ పెంపకం వంటి విధానాలను క్రోడీకరించి విజయగాథలను తయారు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరేట్ వీసీ హాల్ నుంచి డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, కే ఆర్ ఆర్ సి ఎస్డిసి శ్రీదేవి,లో జెడ్పిటిసి డిప్యూటీ సీఎం ఆనందకుమార్, బీసీ కార్పొరేషన్ ఈడీ రాజేంద్రకుమార్, మార్కెటింగ్ ఏడి నిత్యానందం, డిపిటిఓ వెంకటేశ్వర్లు, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ యుగేందర్, డీఎస్ఓ మోహన్ బాబు, డిఈఓ సుబ్బారావు, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, డ్వామా, డి ఆర్ డి ఏ పిడిలు శివప్రసాద్, హరిహరనాథ్, డిసిఓ చంద్రశేఖర్ రెడ్డి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## గద్దె అనురాధను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం పార్టీ నాయకులు

**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలుగా నూతనంగా ఎన్నికైన గద్దె అనురాధ ను రెడ్డిగూడెం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా గురువారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తూ, ఎన్టీఆర్ ఆశయాలు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన అనేకమైన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్న నాయకురాలుగా గద్దె అనురాధ నిలుస్తారని ఆమె నాయకత్వంలో ఎన్టీఆర్ జిల్లా పార్టీ మరింత బలోపేతమై రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పైడిమర్ల కిరణ్ కుమార్ రెడ్డి, ఉయ్యూరు వెంకటేశ్వర రెడ్డి( పెద్దబాబు), డీసీ చైర్మన్ నరెడ్ల బాలకృష్ణారెడ్డి, ఉయ్యూరు రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## గద్దె అనురాధకు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నేతలు



**ఎ.కొండూరు డిసెంబర్ 18 (మేజర్ న్యూస్) :** ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలిగా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ గద్దె అనురాధని గురువారం తిరువూరు ఏఎంసి మాజీ ఛైర్మన్ అలవాల రమేష్ రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు భరోతు పీక్లా నాయక్, జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బాణావతు భీమా నాయక్, తిరువూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పిట్టా చైతన్య,టీడీపీ నాయకులు విజయవాడలోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతం కోసం, అహర్నిశలు కృషి చేస్తూ, ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం, చంద్రబాబు నాయుడు విజన్ ను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో గద్దె అనురాధ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. అనురాధ నాయకత్వంలో ఎన్టీఆర్ జిల్లాలో పార్టీ మరింత బలోపేతమై, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, విజయకేతనం ఎగురువేయటం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మహేష్, రాజా, రమేష్, మణికంఠ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# ముమ్మరంగా పాఠశాలలు సందర్శిస్తున్న డీఈవో యు.వి.సుబ్బారావు





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా విద్యాశాఖ అధికారిగా యు వి సుబ్బారావు బాధ్యతలు చేపట్టి వారం రోజులు కూడా పూర్తి కాలేదు. అయినా సరే వృత్తి పట్ల నిబద్ధత తో,అంకితభావంతో, దీక్షా దక్షితలతో తాను డీఈవోగా డ్యూటీలో చేరిన మూడవ రోజు నుండే జిల్లాలో ముమ్మరంగా పాఠశాలలను సందర్శిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో ఉత్తమ ఫలితాలు సాధించాలనే తపనతో డీఈవో జిల్లా వ్యాప్తంగా ముమ్మర పర్యటనలు చేస్తూ,ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. తనిఖీల్లో భాగంగా ఉదయం 8 గంటలకే నగరంలోని లేడీ ఆంప్తిల్ గవర్నమెంట్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీలతో అసెంబ్లీ నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థినుల విద్యా బోధనను పరిశీలించారు. విద్యార్థినుల నోట్ బుక్స్ ను చూసి ఉపాధ్యాయినులు నోట్ బుక్స్ సరిదిద్దుతున్నారో లేదో క్షుణ్ణంగా పరిశీలించారు. వంద రోజులు యాక్షన్ ప్లాన్ ఎలా అమలు అవుతుందో పరిశీలించారు. తాను అధికారిని అనే దర్పం లేకుండా విద్యార్థులతో మమేకమై వారి సాధక బాధకాలు తెలుసుకోవడం సుబ్బారావు నైజం. పాఠశాల అకాడమిక్ రిజిస్టర్లు రికార్డులను తనిఖీ చేశారు. సిబ్బందికి తగు సలహాలు సూచనలు అందించారు. మరోసారి సందర్శనలో ఏ విధమైన పొరపాట్లు దొర్లకుండా సరిచేసుకోవాలని ప్రధానోపాధ్యాయిని రమ కి తెలిపారు. ప్రధానోపాధ్యాయిని రమ కి వంద రోజులు యాక్షన్ ప్లాన్ అమలు ఎలా చేయాలి? విద్యలో వెనుకబడిన విద్యార్థినులను ఎలా తీర్చిదిద్దాలి? అని, నిరంతర పరిశీలన, తరచూ తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేయడం, విద్యార్థినుల ప్రగతిని ఎప్పటికప్పుడు తల్లిదండ్రులకు నివేదికలు అందించాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం కృష్ణా జిల్లాను పదవ తరగతిలో ఉన్నత స్థానంలో నిలబెట్టాలనే ఆశయంతో పనిచేస్తున్నామని తెలిపారు. వందరోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా, జిల్లావ్యాప్తంగా తాను సుడిగాలి పర్యటనలు చేస్తానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100 రోజులు యాక్షన్ ప్లాన్ ప్రతి పాఠశాలలో చిత్తశుద్ధిగా అమలయ్యేలాగా కృషి చేస్తానన్నారు. జిల్లా కలెక్టర్ బాలాజీ ఆదేశానుసారం జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేస్తానన్నారు. నూరు శాతం ఫలితాలు సాధించడమే తన లక్ష్యం అన్నారు. జిల్లాను పదవ తరగతిలో అగ్రభాగాన నిలపడమే తన ధ్యేయం అని మీడియాకు తెలిపారు.

# పట్టాభి స్మారక భవనం నిర్మాణం కోసం వైసీపీ కుట్రలు ఎంతో కాలం సాగవు

## తెలుగుదేశం సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకుడు స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణం కోసం కలెక్టర్ల సదస్సులో కృష్ణాజిల్లా కలెక్టర్ ను మచిలీపట్నంలో రెండు ఎకరాలు స్థలం కేటాయిస్తూ ప్రతిపాదనలు పంపమన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయాన్ని హర్షిస్తూ పట్టాభి స్మారక భవన నిర్మాణ కమిటీ ప్రధాన కార్యదర్శి, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ ఆధ్వర్యంలో గురువారం పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణానికి కేటాయించిన స్థలం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పట్టాభి స్మారక భవన నిర్మాణ కమిటీ సభ్యులు పాలాభిషేకం చేసి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, మంత్రి కొల్లు రవీంద్ర కు, ఎంపీ, వల్లభనేని బాలసౌరి, ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావు, జనసేన మచిలీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి, బండి రామకృష్ణ, బిజెపి మచిలీపట్నం నియోజకవర్గ కన్వీనర్, సోడిశెట్టి బాలాజీ లకు,కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపి నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణ కమిటీ గత ఆరు సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్న వైసీపీ నాయకుల్లో చలనం లేకపోవడం వారి అధికార గర్వానికి నిదర్శనం అన్నారు. వైసీపీ నాయకులు అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరని, హైకోర్టు ఉత్తర్వులు కూడా ఖాతరు చేయకుండా పట్టాభి స్మారక భవన నిర్మాణానికి మచిలీపట్నం నగర కార్పొరేషన్ లో జాతీయ నాయకుడు పట్టాభి సీతారామయ్య ను అవమానిస్తూ కౌన్సిల్లో తీర్మానం చేయకుండా చేస్తున్న డ్రామాలు ప్రజలు గమనిస్తున్నారు అన్నారు. జాతీయ నాయకులకు విలువనిచ్చే కూటమి ప్రభుత్వం మచిలీపట్నంలో జరుగుతున్న పరిణామాలను ముఖ్యమంత్రి చంద్రబాబు గమనించి జిల్లా కలెక్టర్ ను రెండు ఎకరాలు భూమిని కేటాయిస్తూ ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించమని, ఆ ప్రతిపాదనను క్యాబినెట్ తీర్మానంలో ఆమోదిస్తామని చంద్రబాబు ప్రకటించడం పట్ల మచిలీపట్నంలో ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు అన్నారు. బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, పట్టాభి స్మారక భవన నిర్మాణ కమిటీ ప్రధాన కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ. పట్టాభి స్మారక భవన నిర్మాణం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు చూపిన శ్రద్ధ అభినందనీయమని, కూటమి ప్రభుత్వం జాతీయ నాయకులను గౌరవిస్తుంది అనడానికి నిదర్శనం మచిలీపట్నంలో స్వర్గీయ మాజీ ప్రధానులు, పీవీ నరసింహారావు, అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహాలతో పాటు పట్టాభి స్మారక భవన నిర్మాణాన్ని ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్మించడమే అన్నారు. ముఖ్యంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా పట్టాభి స్మారక భవనాన్ని మచిలీపట్నంలో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావు, జనసేన మచిలీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బండి రామకృష్ణ, బిజెపి మచిలీపట్నం నియోజకవర్గ కన్వీనర్, సోడిశెట్టి బాలాజీ ల కృషి అభినందనీయం అన్నారు. ఆంధ్ర బ్యాంకు స్థాపించి మచిలీపట్నం నకు జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చిన భోగరాజు పట్టాభి సీతారామయ్య జీవితం ఆదర్శనీయంగా మచిలీపట్నంలో కూటమి ప్రభుత్వం పట్టాభి స్మారక భవనాన్ని నిర్మించి తీరుతుందని, ఇక్కడ ఉన్నది కూటమి ప్రభుత్వమని, వైసీపీ ప్రభుత్వం కాదని ఇప్పటికైనా వైసీపీ నాయకులు గ్రహిస్తారా? అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టాభి స్మారక భవన నిర్మాణ కమిటీ సభ్యులు, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, ఎం. సుబ్రహ్మణ్యం, నిమ్మగడ్డ శ్రీధర్, సూరిశెట్టి హరికృష్ణ, బొడ్డు నాగరాజు, ఆళ్ల మాధవ, పి. ఎస్ ఎస్ ఆర్ శర్మ, గండికోట అంజిబాబు, లోల్లా కుటుంబ శాస్త్రి, తంగిరాల మిధున వ్యాస్, చోడవరపు లక్ష్మీ ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ ఎంవీ కృష్ణారావు శత జయంతి ఉత్సవాలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అభివృద్ధికి శాశ్వత చిరునామా మండలి కుటుంబం అని రాజరాజేశ్వరి సమేత శ్రీ రాజశేఖర స్వామి వారి దేవస్థానం చైర్మన్ ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య) అన్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి దివిసీమ గాంధీ మండలి వెంకటకృష్ణారావు శతజయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. గురువారం స్థానిక వంతెన సెంటర్లోని కృష్ణారావు విగ్రహానికి చైర్మన్ కన్నయ్య, డైరెక్టర్లు అన్నపరెడ్డి వెంకటేశ్వరమ్మ, అవనిగడ్డ రమేష్, గాలం దుర్గ, కోసూరు అవినాష్, వెఱుతురుమిల్లి వెంకటేశ్వరరావు, గోళ్ళ హంస, విష్ణుబొట్ల లక్ష్మీ నరసమ్మ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ కన్నయ్య మాట్లా డుతూ దివిసీమ ప్రగతిలో నాడు మండలి వెంకట కృష్ణారావు, నేడు మండలి బుద్ధప్రసాద్ కృషి అపూర్వమన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి, ఉమ్మడి రాష్ట్ర మంత్రిగా తెలుగు రాష్ట్ర ప్రగతికి, మరోవైపు తెలుగు భాష వికాసానికి వెంకట కృష్ణారావు విశేష కృషి చేయగా, వారి తనయుడు బుద్ధప్రసాద్ తండ్రి బాటలో కృషి చేస్తున్నార న్నారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం కమిటీల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గాంధీ క్షేత్రం ప్రధాన కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు ఎమ్మెల్యే తనయుడు మండలి వెంకట్రామ్, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, పీఏసీఎస్ చైర్మన్లు యలవర్తి చిన్నా, మాదివాడ రత్నారావు, యర్రంశెట్టి సుబ్బారావు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కైలే

**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పలు గ్రామాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తల కుటుంబాలను ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ పరామర్శించారు. మండల పరిధిలోని హనుమంతపురం గ్రామంలో వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్ తల్లి లలిత కామినేని ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆమెను అనిల్ కుమార్ పరామర్శించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదే గ్రామంలో అనారోగ్యంతో చికిత్స పొందిన మాజీ ఎంపీపీ శొంఠి వెంకటేశ్వరరావు, పలువురు పార్టీ కార్యకర్తల కుటుంబాలను ఆయన పరామర్శించారు.



అలాగే కపిలేశ్వరపురం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొణతం శివరామకృష్ణ ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురికాగా ఆయనను కూడా అనిల్ కుమార్ పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే గురజాడ, మంటాడ గ్రామాలలో పర్యటించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలు కుటుంబాలను కూడా ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ తో పాటు రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు బొడ్డు రమేష్, చింతలపూడి గవాస్కరరాజు, మండల పార్టీ అధ్యక్షులు యలమంచిలి గణేష్ బాబు, కృష్ణాజిల్లా వాలంటరీ విభాగం అధ్యక్షులు పోలిమెట్ల వంశీకృష్ణ, వైస్ ఎంపీపీ గంజాల సీతారామయ్య, తిరుమల శెట్టి వాసు, మొవ్వ మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కొడాలి రాంబాబు, సర్పంచులు కలపాల రాంబాబు, కోట మణిరాజ్, మైనార్టీ సెల్ పామర్రు నియోజకవర్గ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, క్రిస్టియన్ సెల్ పామర్రు నియోజకవర్గ అధ్యక్షులు ఇజం, పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నూరు శాతం ఫలితాలు సాధించాలి

**మొవ్వ మేజర్ న్యూస్:** ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నూరు శాతం ఫలితాలు సాధించాలని ఉయ్యూరు డివిజన్ డివైఇఓ పద్మారాణి విద్యార్థులకు పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని నిడుమోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఉపాధ్యాయులకు, దిశా నిర్దేశించారు. పదవ తరగతి విద్యార్థులకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ అమలుపై ఆరా తీశారు. ఈ సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు అందరూ కూడా నూరు శాతం ఉత్తీర్ణత సాధించెందుకు ఉపాధ్యాయుల కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థి ఉదయం సాయంత్రం అదనపు తరగతులకు హాజరై ఈ కార్యక్రమాన్ని వినియోగించుకుని సత్ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-1ఎ. భాను ప్రకాష్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. అరుణ పాల్గొన్నారు.

## పోస్ట్ మెన్ వసంతరావుపై మరోసారి సస్పెన్షన్ వేటు



**జగ్గయ్యపేట, డిసెంబర్ 18, మేజర్ న్యూస్ :** పట్టణంలో పోస్ట్మాన్ పోతురాజు వీర వసంతరావు తన యొక్క విధులను సక్రమంగా నిర్వహించకుండా, అనేక అవినీతి అక్రమ కార్యక్రమాలు చేస్తూ, తన స్థానంలో వేరొక ప్రైవేట్ వ్యక్తిని అనధికారికంగా నియమించుకుని పోస్ట్ ఆఫీస్ ఉత్తరాలను డెలివరీ చేయించుట వంటి వాటికి పాల్పడటం నిర్ధారణ కావడంతో పోస్టల్ శాఖ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నిబంధనలను అతిక్రమించడంపై సస్పెన్షన్ కు గురైన విషయం తెలిసింది. ఆ తర్వాత తిరిగి మరల ఉద్యోగ అవకాశం కల్పించడంతో ఇటీవల జగ్గయ్యపేటలో పోస్ట్ మెన్ విధులను ప్రైవేటు వ్యక్తికి అప్పగించి విధులు నిర్వహించడంపై నందిగామ ఇన్స్పెక్టర్ విష్ణు ఆకస్మిక తనిఖీ చేసి పట్టుకున్న సందర్భంలో గలాట జరగటం దానిపై పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదులు చేశారు. ఆ తర్వాత ఇన్స్పెక్టర్ విష్ణు శాఖ పరమైన విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదికను సమర్పించారు. దానిపై పోస్ట్మాన్ వసంతరావును వెంటనే సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## దివ్యాంగ చిన్నారులతో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకున్న వేములకొండ తిరుపతి రావు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు మండలం, జి.కొండూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పంచాయతీ రాజ్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేములకొండ తిరుపతి రావు తన పుట్టినరోజు వేడులకను దివ్యాంగ చిన్నారులతో కలిసి జరుపుకున్నారు. చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి వారికీ స్వీట్స్ పంపిణి చెయ్యడం జరిగింది. వారి అవసరాల నిమిత్తం స్టిములేటర్ కావాలని కోరగా, వారం రోజుల్లో అందిస్తానని తెలిపారుఈ కార్యక్రమంలో స్టేట్ స్టూడెంట్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రవిచంద్ర, వెంకటేశ్వరవు, కిషోర్, గోపాల్, భార్గవ్,గోవర్ధన్, సైదులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## కొండపల్లి మున్సిపాలిటీ 8వ డివిజన్లో చైర్మన్ పర్యటన



**కొండపల్లి మేజర్ న్యూస్ :** కొండపల్లి మున్సిపాలిటీలో 8వ డివిజన్లో సమ స్యలను పరిశీలించిన చైర్మన్ చెన్నుబోయిన చిట్టి బాబుకూటమి నాయకులతో కలిసి చెన్నుబోయిన చిట్టి బాబు గురువారం 8వ డివిజన్లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చుట్టకుదురు శ్రీనివాసరావు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కాగిత

**పెడన మేజర్ న్యూస్ :** వివిధ రోగాలతో ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల శ్రద్ధగా ఉండాలని మెరుగైన వైద్యాన్ని ప్రజలకు అందించాలని నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ వైద్యులను కోరారు. ఈ మేరకు గూడూరు లో గల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ను సందర్శించి రోగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ అక్కడున్న వైద్య సేవల గురించి తెలుసుకుంటూ, రోగులతో స్థానికులతో మాట్లాడమని తెలిపారు. ప్రజా ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం వహించకుండా వచ్చిన రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి సి చైర్మన్ పోతన స్వామి నాయుడు టీడీపీ నాయకులు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## శివాలయంలో అన్నసమారాధన



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రాచీన శివాలయంగా పేరొందిన శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ రాజశేఖరస్వామి దేవస్థానంలో భారీ అన్న సమారాధన నిర్వహించారు. గురువారం మాస శివరాత్రి సందర్భంగా అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నసంతర్పణకు ఎమ్మెల్యే తనయుడు మండలి వెంకట్రావు విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత ధర్మకర్తల మండలి చైర్మన్ ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య) ఆహ్వానం మేరకు విచ్చేసిన వెంకట్రామ్ రాజరాజేశ్వరి సమేత శ్రీ రాజశేఖరస్వామిని దర్శించుకుని పూజలు జరిపించుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కన్నయ్య, డైరెక్టర్లు అన్నపరెడ్డి వెంకటేశ్వరమ్మ, అవనిగడ్డ రమేష్, కోసూరు అవినాష్ వెంకట్రామ్ ను సత్కరించారు. అన్నదాన కమిటీ ప్రతినిధులు అరవ శ్రీనివాసరావు, అన్నపరెడ్డి వెంకటేశ్వరరావు, రాధాకృష్ణ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, ముళ్లపూడి శ్రీనివాసరావు, కొండవీటి గోవిందు పాల్గొన్నారు.

## 21న పల్స్ పోలియో కార్యక్రమం



**విజయవాడ, మేజర్ న్యూస్ :** తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గురువారం డిసెంబర్ 21వ తారీఖున జరుగు పల్స్ పోలియో కార్యక్రమం, నిర్వహించుటకు, విధి విధానాలు తెలియ పరచుట కొరకు విజయవాడ పట్టణంలో గల అన్ని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు సూపర్వైజర్లకు, ఏఎన్ఎం లకు,, బూత్ వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుహాసిని మాట్లాడుతూ, అప్పుడే పుట్టిన, శిశువు నుండి అయిదు సంవత్సరాల్లోపు పిల్లలందరికీ అదనపు రెండు చుక్కలు పోలియో డోస్ తప్పక ఇప్పించగలరని, తీవ్రమైన జలుబు దగ్గు జ్వరం ఉన్నప్పుడు మాత్రమే వైద్యుని సంప్రదించి ఈ అదనపు పోలియో డ్రాప్స్ వేయించాలని, తెలుపుతూ ఎన్టీఆర్ జిల్లాలో 966 పోలియో బూత్స్ పరిధిలో 2,48,900 మంది పిల్లలకు లక్ష్యముగా నిర్దేశించుకుని, ఈ పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించబడుతుందని, కావున వైద్య సిబ్బందికి ప్రజలు, తల్లిదండ్రులు సహకరించి వారి పిల్లలకు ఈ అదనపు పోలియో చుక్కలు వేయించవలసిందిగా తెలియపరిచినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అర్జున్ రావు సిఎంహెచ్ఓ, డాక్టర్ బాబు శ్రీనివాసరావు ఏఎంహెచ్ఓ, డాక్టర్ గోపాలకృష్ణ ఏఎంహెచ్ఓ, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ప్రజలకు-ప్రభుత్వానికి వారధిగా ప్రజాదర్బార్

### టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్



**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని నేరుగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే వేదికగా ప్రజాదర్బార్ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోందని టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ అన్నారు. గురువారం ఉదయం 4వ డివిజన్‌లో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి హాజరై ప్రజల సమస్యలు, వినతులు వింటూ ఒక్కో వినతిపత్రం గద్దె క్రాంతి కుమార్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే వేదికగా ప్రజాదర్బార్ కొనసాగుతుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరేలా తాము నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు ఈ వేదికను సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వంలో పట్టాలు ఇచ్చినప్పటికీ స్థలాలు చూపించలేదని ప్రజలు ప్రజాదర్బార్‌లో ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కొందరినుంచి ఇల్లు కడతామని చెప్పి డబ్బులు వసూలు చేసి ఎటువంటి నిర్మాణాలు చేపట్టలేదని ప్రజలు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పింఛన్లు, కొత్త ఇళ్ళు కొరకు అర్జీలు వస్తున్నట్లు జాస్తి సాంబశివరావు తెలిపారు. జగన్ ప్రభుత్వంలో పేద ప్రజలను దొంగ పట్టాలిచ్చి నిలువునా మోసం చేశారని జాస్తి సాంబశివరావు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వడ్లపట్ల గోపాలకృష్ణ, చలిమిశెట్టి రాజమణి, వ్యాస్, కొర్రపాటి సురేంద్ర, బత్తుల దుర్గారావు, నగీనా, కోడూరు వాసు, దేవరపల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ పొదుపు ప్రగతికి మలుపు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ప్రస్తుత పరిస్థితుల్లో విద్యుత్ పొదుపుగా వాడుకోవడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాటించాలని విద్యుత్ శాఖ సబ్ డివిజనల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ సుబ్రహ్మణ్యేశ్వర రావు అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా ఇంధనం పొదుపు ప్రగతికి మలుపు అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంధనాన్ని పొదుపుగా వాడుకోవడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని అన్నారు. విద్యార్థులు గృహాలలో విద్యుత్ వినియోగాన్ని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మత్తి నాగమల్లేశ్వరరావు, విద్యుత్ శాఖ అధికారులు ఎస్ వి వి సత్యనారాయణ, ప్రసాద్ పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు




**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నంలోని సియోను ప్రార్థనా మందిరంలో సెమిక్రిస్మస్ వేడుకల్లో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదుతో కలిసి పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి జంపాల సీతారామయ్య బుధవారం సాయంత్రం పాల్గొని ఈ సందర్భంగా కేకును కట్ చేశారు. ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చేసుకునే అతి పెద్ద పండుగ క్రిస్మస్ అని తెలిపారు. లోక రక్షకుడైన యేసుక్రీస్తు ఆశీస్సులు మనందరికీ ఉండాలన్నారు. ప్రపంచమంతా చేసుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అన్నారు. ఏసుక్రీస్తు చూపిన బాటలో మనమంతా నడవాలని సర్వమానవాళి సుఖసంతోషాలతో ఉండాలని ఆ దేవదేవుని ప్రార్థిస్తున్నామన్నారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## వీరాంజనేయ స్వామి ఆలయ పాలకమండలి సభ్యుడు రామాచార్యులు హఠాన్మరణం



**పామర్రు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉండ్రపూడి – పోలవరం అడ్డరోడ్డు వద్ద గల శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం మాజీ ప్రధానార్చకులు, ప్రస్తుత దేవస్థాన పాలకమండలి సభ్యులు అగ్నిహోత్రం రామాచార్యులు హఠాన్మరణం చెందారు. బుధవారం రాత్రి ఆయన హఠాన్మరణం చెందగా గురువారం కుటుంబ సభ్యులు అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఆయన మృతి పట్ల ఆలయ పాలకమండలి చైర్మన్ తాడిశెట్టి వెంకటేశ్వరరావు, ఇతర పాలక మండలి సభ్యులు, ఆలయ కార్య నిర్వహణ అధికారి పి.వి.ఎన్.వి.ప్రసాదరావు, సిబ్బంది తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## సూసైడ్ లెటర్ వ్రాసి ఆత్మహత్య చేసుకున్న మహ్మద్ ఇబ్రహీం





**జగ్గయ్యపేట, డిసెంబర్ 18, మేజర్ న్యూస్ :** పట్టణంలో డాలర్స్ కాలనీ రోడ్డు లో ఆత్మ హత్యాయత్నంలో గాయపడ్డ వ్యక్తి. రాత్రి పూట 9.30 నిమిషాల సమయంలో సంఘటన జరిగిందని తెలిపారు. సూసైడ్ లెటర్ వ్రాసి మహ్మద్ ఇబ్రాహీం ఆత్మ హత్య చేసుకున్నారని తెలిపారు. హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి స్థానికులు తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. మృతుడు హైదరాబాద్‌లో ఐనాస్ ఫార్మా కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్ పని చేస్తున్నారని తెలిపారు. మెరుగైన వైద్యం కోసం విజయవాడ ఆస్పత్రికి పోలీసులు తరలించారు. విజయవాడ గొల్లపూడి ఆంధ్ర ఆసు పత్రిలో చికిత్స పొందుతూ తెల్లవారు ఝూమున 4గంటల సమయంలో మృతి చెందినట్లు తెలిపారు. ఇబ్రహీం డెడ్ బాడీని జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసు పత్రికి తీసుకు వచ్చిన డెడ్ బాడీకి పోస్ట్ మార్టం చేయడం జరిగింది. ఘటనా స్థలంలో సూసైడ్ లెటర్ దొరకడంతో పోలీసులు ఆత్మహత్యగా నిర్ధారణ చేయండి జరిగింది. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం నిర్మాణానికి విరాళం



**హనుమాన్ జంక్షన్, మేజర్ న్యూస్ :** బాపులపాడు గ్రామంలో నూతనంగా నిర్మాణం జరుపుకుంటున్న శ్రీ హరి హర సుత అయ్యప్ప స్వామి వారి దేవస్థానం నిర్మాణానికి గ్రామ వాస్తవ్యులు గుత్తా శ్రీనివాస్–పద్మలత దంపతులు రూ.3,50,000లు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దంపతులను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అయ్యప్ప స్వామి కృపతో వారు, వారి కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆలయ కమిటీ ఆకాంక్ష వ్యక్తం చేసింది. దేవాలయ నిర్మాణా నికి గ్రామస్తులు అందిస్తున్న విరాళాలు అభినందనీయమని, భక్తుల సహకా రంతో ఆలయ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని కమిటీ సభ్యులు తెలిపారు.

## ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ బోర్డ్ సమావేశంలో పాల్గొన్న అంకెం ఇందిరా ప్రియదర్శిని



**జి కొండూరు మేజర్ న్యూస్ :** విజయవాడలోని ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ కార్యాలయంలో నేడు వేగుళ్ల లీలా కృష్ణ చైర్మన్ ఆధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐడీసీ బోర్డ్ సమావేశంలో మేనేజింగ్ డైరెక్టర్ తిరుమలరావు, ప్రభుత్వ అధికారులు, డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని సహచర డైరెక్టర్ల తో కలిసి పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో తారకరామ ఎత్తిపోతల స్కీమ్,, ఎన్టీఆర్ జిల్లాలో విజిట్ చేసిన పంప్ హౌస్ స్కీమ్‌ల చెరువుల ఆధునీకరణ స్థితి గతుల గురించి అంకెం ఇందిరా ప్రియదర్శిని,చైర్మన్‌కి, మేనేజింగ్ డైరెక్టర్ కి వివరించటం జరిగింది

# ప్రతిరోజు నీటి పరీక్షలు ఖచ్చితంగా నిర్వహించాలి





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రతిరోజు నీటి పరీక్షలు ఖచ్చితంగా నిర్వహించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా వేముల శ్యామలా దేవి రోడ్డు, ఏఎస్ రామారావు రోడ్డు, క్రీస్తు రాజపురం, గంగిరెద్దుల దిబ్బ, మహానాడు రోడ్డు ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా గంగిరెద్దుల దిబ్బ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజు నీటి పరీక్షలు ఖచ్చితంగా నిర్వహించాలని, పాత పైప్ లైన్లతో లీకేజీ సమస్యలు వచ్చే ప్రతి పైప్లైన్ లు మార్చి కొత్త పైప్ లైన్లు వేసి ఎక్కడ లీకేజీ లేకుండా నీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్కరికి శుద్ధమైన త్రాగునీరు సరఫరా అవుతుందా లేదా అని ప్రతి రోజు నిర్ధారించుకోవాలని, ప్రత్యేకంగా కొండప్రాంతాలలో తాగు నీటి సమస్య లేకుండా ప్రతిరోజు అసిస్టెంట్ ఇంజనీర్లు, ఎమినిటీలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజలతో మాట్లాడి వారికున్న సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరించుకుంటూ ఎటువంటి తాగునీటి సమస్యలు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. నగర పరిధిలో గల అన్ని ప్రాంతాలలో ఎమినిటీ సెక్రటరీలు ప్రతిరోజు తాగునీరు పై ప్రజల అభిప్రాయాలు తీసుకోవాలని ఎక్కడైనా దుర్వాసన వస్తున్నది అని తెలిసినచో వెంటనే అది కలుషితముగా లేదా క్లోరిన్ కలిపిన నీరా అనేది తెలుసుకొని ఒకవేళ కలుషితం కానీ పక్షంలో అది క్లోరిన్ ద్వారా కూడా వాసన వస్తుందని ప్రజలను అవగాహన కల్పించాలని ఒకవేళ కలుషితమైన పక్షంలో వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, ఈ ప్రక్రియ ప్రతిరోజు జరిగేలా అధికారులు పర్యవేక్షిస్తుండాలని అధికారులను ఆదేశించారు. హెడ్ వాటర్ వర్క్స్ లో శుద్ధమైన త్రాగునీరు మనం పంపిణీ ఎలా చేస్తున్నామో ప్రజల వద్దకు కూడా శుద్ధమైన తాగునీరు అంతే శుద్ధత తో వెళ్లేటట్టు నిర్ధారించుకోవాలని దానికి ఈ ప్రక్రియ ఎంతో అవసరం అని, దీనికి ఖచ్చితంగా అధికారులందరూ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె. షమ్మీ, చీఫ్ ఇంజనీర్ (ఇంచార్జ్) పి.సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో ఆలోచనా శక్తికి వేదికగా సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలు

**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 18, మేజర్ న్యూస్ :** బాపులపాడు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ స్వేర్ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి రాంబాల సింగ్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు వివిధ అంశాల్లో ప్రదర్శించిన ప్రతిభ అద్భుతమని ప్రశంసించారు. ఇలాంటి సైన్స్ ఫెయిర్ ప్రదర్శనల ద్వారా విద్యార్థుల్లో సైన్స్, టెక్నాలజీపై ఆసక్తి పెరిగి, సృజనాత్మకత



మరింత వికసిస్తుందని, ఇది వారి భవిష్యత్తుకు దోహదపడుతుందని అన్నారు. మొత్తం ఏడు అంశాల్లో ప్రదర్శనలు నిర్వహించినట్లు మండల సైన్స్ ఆర్గనైజర్ డి. నాగమల్లేశ్వరరావు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా ఎస్వీఎస్ జూనియర్ కాలేజీ జూనియర్ కెమిస్ట్రీ లెక్చరర్ కె. రంగమ్మ, బోటనీ లెక్చరర్ ఎల్. సునీల్ కుమార్, మాథ్స్ ఎస్ఏ సరిత, గణిత ఎస్ఏ మురళి వ్యవహరించారు. కార్యక్రమంలో మొత్తం 75 మంది విద్యార్థులు, మండలంలోని వివిధ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం కెరీర్ ఫెస్ట్ కార్యక్రమాన్ని కూడా నిర్వహించి, విద్యార్థి దశ నుంచే కెరీర్‌పై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని ఎంఈఓ రాంబాల సింగ్ సూచించారు.

# వైభవంగా అధివాస పూజలు

### కుంభాభిషేక మహోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ దంపతులు

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** పాగోలులోని శ్రీకైవల్యాశ్రమ చలచల భోధోపదేశ మందిర ప్రాంగణంలోని కమలాత్మికా సహిత అచలేశ్వర మందిర కుంభాభిషేక మహోత్సవాల్లో భాగంగా రెండవ రోజైన గురువారం పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఉదయం విఘ్నేశ్వరపూజ, మూలవి రాట్నుకు అభిషేకాలు, ధాన్యాధివాసము, సాయంత్రం రుద్రహోమము, దత్తాత్రేయ హోమము, సుబ్రహ్మణ్య, దక్షిణామూర్తి హోమాలు, నవగ్రహ పంచసూక్తములు, హవనము, కుంభం ఆవాహన, శ్రీసదాశివ మూర్తి ఊరేగింపు, పుష్పాధివాసము, దర్బారుసేవ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి.

**పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ దంపతులు**

కుంభాభిషేక మహోత్సవాల్లో జరుగుతున్న పూజల్లో గురువారం రాత్రి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ - విజయలక్ష్మి దంపతులు, వారి కుమారుడు, యువనేత మండలి వెంకట్రామ్మ పాల్గొని పూజలు చేశారు. కమలాత్మికా సహిత అచలేశ్వరస్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. ప్రతిష్ఠామూర్తి శ్రీసదాశివమూర్తికి పుష్పాధివాస పూజల్లో ఎమ్మెల్యే దంపతులు





పాల్గొన్నారు. కైవల్యాశ్రమ మందిరంలో ఒకే పానమట్టంపై ఉన్న సహస్ర లింగాలను దర్శించుకున్నారు.

ఆలయ ట్రస్టీలు మేకా బంగారుబాబు దంపతులు, చాపరాల గాంధీప్రసాద్ దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొనగా, శ్రీశైలం మౌనస్వామి ఆశ్రమ పీఠాధిపతి శివరుద్రస్వామి, విద్యాసాగర్ స్వామిలు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కొత్తూరు దుర్గాసూర్యప్రసాద్ శర్మ, ఇంద్రగంటి విశ్వనాథశర్మ, శ్రీనివాసమూర్తిల ఆధ్వర్యంలో వేదపండితులు పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి. పూజా కార్యక్రమాల్లో మంగళాపురం సర్పంచ్ దొక్కు నాగేశ్వరరావు, స్థానిక ప్రముఖులు, కైవల్యాశ్రమ శిష్యబృందం పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

**నేడు ప్రతిష్ఠ - కుంభాభిషేకము**

శుక్రవారం మార్గశిర బహుళ అమావాస్య జ్యేష్ఠ నక్షత్రయుక్త మకర లగ్నమందు ఉదయం గం.10.05లకు సదాశివమూర్తి ప్రతిష్ఠా కార్యక్రమం, కుంభలగ్నమందు గం.11.05 లకు శిఖర స్వామికి కుంభాభిషేకము అనంతరం అభిజిత్ లగ్నమందు శ్రీకమలాత్మికా సహిత అచలేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు.


## అక్రమంగా పిల్లలను విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

(మొదటిపేజీ తరువాయి)

పీడీ యాక్ట్ కేసులు నమోదు చేసి వారికి కఠిన శిక్షలు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిల్లలను విక్రయిస్తున్న ముఠాను అరెస్టు చేశామన్నారు. గతంలో బలగం సరోజినీ మరో నలుగురిని అరెస్టు చేసి, ఆరుగురు పిల్లలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఆ కేసులో సరోజినీ తో పాటు షేక్ ఫరీనా నిందితురాలిగా ఉండన్నారు. వీరిద్దరూ శిక్ష పడగా బెయిల్ పై, జైలు నుంచి బయటికి వచ్చారని, వారి మీద నిఘా పెట్టగా మరోసారి అరెస్టు చేసి ఐదుగురు పిల్లలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. పక్క సమాచారంతో రెండు చోట్ల ఏకకాలంలో దాడులు చేసి పసిపిల్లలను విక్రయించే ముఠాను పట్టుకున్నామన్నారు. నిందితులపై పీడీయాక్ట్ లు కేసులను నమోదు చేసి వారికి కఠిన శిక్షలు పడి, జైలుకు పంపే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా 2025 మార్చి 1వ తేదిన అక్రమంగా పిల్లలను విక్రయిస్తున్న విజయవాడ, సితార సెంటర్ ఏరియాకు చెందిన బగళం సరోజినీ మరో నలుగురు మహిళలను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి విక్రయించడానికి ఉంచిన ముగ్గురు పిల్లలను స్వాదీనం చేసుకుని, ఒక బాబుని విక్రయించగా వచ్చిన నాలుగు లక్షల రూపాయలను స్వాదినం చేసుకుని వారిని అరెస్ట్ చేసి జైలుకు పంపించడం జరిగిందన్నారు. అనంతరం వారు విక్రయించిన మరో ముగ్గురు పిల్లలను కూడా రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో పై ముద్దాయిలు అయిన బగళం సరోజినీ అలియాస్ బలగం సరోజినీ (31) మరియు షేక్ ఫరీనా (26) లు జైలు నుండి బెయిలుపై విడుదలయ్యారని, వీరి కదలికలపై నిఘా ఏర్పాటు చేశామని, ఈ నేపథ్యంలో బుధవారం అనగా డిసెంబర్ 17 న రాబడిన పక్కా సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఏ.సి.పి కె. లతాకుమారి, పశ్చిమ ఎ.సి.పి. ఎన్.వి.దుర్గా రావు, నార్త్ ఏ. సి. పి. స్రవంతి రాయ్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్, భవానిపురం, నున్న ఇన్స్పెక్టర్లు వారి సిబ్బందితో కలిసి ఏక కాలంలో దాడులు నిర్వహించి భవానిపురం కుమ్మరి పాలెం సెంటర్ సమీపంలో ఐదుగురుని, నున్న పోలీస్ స్టేషన్ పరిధిలో ఉడాకాలని ఏరియాలో ముగ్గురుని అదుపులోనికి తీసుకుని విచారించి వారి వద్ద నుండి విక్రయించడానికి ఉంచిన నలుగురు పిల్లలను మరియు 3 లక్షల 30 వేల రూపాయల నగదు స్వాదీనం చేసుకుని వారిని అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితురాలు సరోజినీ ఇచ్చిన సమాచారంపై గురువారం ఉదయం టూ టౌన్ పోలీసు స్టేషన్ పరిదిలో ఇద్దరు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని మరో పాపను రెస్క్యూ చేయడం జరిగిందని తెలిపారు. వీరంతా కూడా సితార సెంటర్ కు చెందిన బలగం సరోజినీ సులభంగా డబ్బులు సంపాదించడానికి పిల్లలు లేని వారికి అక్రమంగా పిల్లలను విక్రయించడం ఎంచుకుందని ఈ క్రమంలో డిల్లీ కి చెందిన కిరణ్ శర్మ అనే అమ్మాయిని, ముంబాయి కి చెందిన కవిత, నూరి, సతీష్ అనే వారిని పరిచయం చేసుకుని వారు అక్కడ నుండి విజయవాడకు పిల్లలను తీసుకు వచ్చి సరోజినీ కి లక్ష నుండి రెండు లక్షల రూపాయలకు అమ్ముతారని సరోజినీ పిల్లలు లేని వారిని, సంతానలేమితో బాధపడుతున్న వారిని లక్ష్యంగా చేసుకుని వారికి నాలుగు నుండి ఐదు లక్షల రూపాయల వరకు బేరం కుదుర్చుకుని పిల్లలను అమ్ముతుందని తెలిపారు. ఈ క్రమంలో సరోజినీ అక్రమంగా పిల్లలను విక్రయించడానికి నగరంలో కొంతమందితో కలిసి ఒక ముఠా గా ఏర్పడి డిల్లీ, ముంబాయిల నుండి తీసుకు వచ్చిన పిల్లలను విజయవాడ చుట్టుపక్కల ప్రాంతాలలో ఇతరులకు అమ్మేదని వివరించారు. సరోజినిపై గతంలో హైదరాబాదు మేడ్ పల్లి, గోపాలపురంలో మరియు విజయవాడ నున్న కేసులలో పిల్లలను అక్రమంగా విక్రయించిన కేసులలో అరెస్ట్ కాబడి జైలు కు వెళ్ళిందని, ఈ సమయంలో పిల్లలు లేని వారి వివరాల ద్వారా వారిని మధ్య పెట్టి వారికి పిల్లలను అమ్మేది. మరో నిందితురాలు గరికముక్కు విజయలక్ష్మి పై మంగళగిరి, ఏలూరు, కోదాడ, జనగాం మరియు సూర్యాపేట పోలీస్ స్టేషన్లలో మొత్తం 05 కేసులు ఉన్నాయని, ఈమె ఈ కేసులలో జైలుకి వెళ్లి వచ్చినా కూడా తన పంధా మార్చుకోకుండా పిల్లలను అక్రమంగా విక్రయించడంలో మధ్యవర్తిగా వ్యవహరిస్తుండన్నారు. ముక్కిపేట నందినీ పై హైదరాబాదు గోపాలపురం పోలీస్ స్టేషన్ లో ఒక కేసు ఉందని, ఫరీనా పై విజయవాడ నున్నలో ఒక కేసు కలదు. వీరందరూ ఒక ముఠా గా ఏర్పడి పిల్లలను అక్రమంగా విక్రయించడం చేస్తున్నట్లు తెలిపారు. సరోజినీ బెయిల్ పై విడుదలైన తరువాత కూడా తన ప్రవృత్తిని మార్చుకోకుండా అదే పంధాను కొనసాగిస్తూ డిల్లీకి చెందిన కిరణ్ శర్మ, భారతిల దగ్గర నుండి మరో ఇద్దరు పిల్లలను తీసుకుని వచ్చి భవానిపురంలోని బ్లెస్సి కు, మరో పాపను షేక్ ఫరీనా ద్వారా నున్న పోలీస్ స్టేషన్ పరిదిలో ఒక వ్యక్తికి అమ్మజూపిందన్నారు. వారిని కూడా రెస్క్యూ చేయడం జరిగిందని, మరో పాపను యోహాన్, శ్రీను ల ద్వారా కొత్త పేట పోలీసు స్టేషన్ పరిదిలో అమ్మజూపిందని, వీరిపై భవానిపురం, నున్న, కొత్తపేట పి.ఎస్.లలో కేసులు నమోదు చేయడం జరిగిందని, నిందితులపై పి.డి యాక్ట్ కేసులను నమోదు చేసి వారిని జైలుకు పంపే విధంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్, లా & ఆర్డర్ అధికారులను పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో డి.సి.పి.లు కృష్ణ కాంత్ పటేల్ ఐ.పి.ఎస్, కె.జి.వి.సరిత, ఏ.డి.సి.పి.లు జి.రామకృష్ణ, ఏ.సి.పి.లు. కె.లతాకుమారి, ఎన్.వి.దుర్గా రావు , స్రవంతి రాయ్ , ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# అక్కినేని నాగేశ్వరరావు విద్యాభివృద్ధికి కృషిచేసిన మహనీయుడు






- అక్కినేని నాగేశ్వరరావు కళాశాల విశ్వవిద్యాలయ స్థాయికి ఎదగాలి
- కళాశాల వజ్రోత్సవ వేడుకల్లో మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు

**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** తెలుగు చలనచిత్ర పరిశ్రమలో చెరగని ముద్ర వేసిన మహానటుడు, పద్మభూషణ్ అక్కినేని నాగేశ్వరరావు విద్యాభివృద్ధికి కృషిచేసిన మహనీయుడని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు కొనియాడారు. గురువారం ఉదయం ఆయన గుడివాడలోని అక్కినేని నాగేశ్వరరావు కళాశాల వజ్రోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడివాడలో సరైన విద్యాసంస్థ లేని లోటును గమనించి ఎందరో మహనీయుల కృషితో కళాశాల ఏర్పాటు అయిందని గుర్తు చేస్తూ, నేటితరం వారందరినీ గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కళాశాలో చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత స్థానాలకు చేరుకున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటి పూర్వ విద్యార్థులు కళాశాల మరింత అభివృద్ధికి కృషిచేయాలని కోరారు. వారి సహకారంతో కళాశాల విశ్వవిద్యాలయ స్థాయికి ఎదగాలి అని ఆకాంక్షించారు. కళాశాలలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కోసం తనవంతు రూ.50 లక్షలు ప్రకటించిన ఈనాడు విద్యాసంస్థల యాజమాన్యాన్ని అభినందిస్తూ, వారే దానిని నిర్వహించేలా చూడాలని కోరారు. విద్యావ్యవస్థలో సంస్కరణలు అవసరమని చెబుతూ, అవి ఉపాధి అవకాశాలను పెంపొందించే విధంగా నైపుణ్యాభివృద్ధితో కూడిన మార్పులు ఉండాలని ఆకాంక్షించారు. యువత చదువుతో పాటు సంస్కారాన్ని పెంపొందించుకోవాలని, పదిమందికి ఉపయోగపడే విధంగా ఆదర్శవంతమైన జీవితం జీవించాలన్నారు. కుటుంబ వ్యవస్థకు ప్రాధాన్యత ఇవ్వాలని, తల్లిదండ్రులను విడనాడకుండా కడవరకు వారి బాగోగులను చూడాల్సిన బాధ్యత పిల్లలపై ఉందన్నారు. యువత మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు లోను కాకుండా వాటికి దూరంగా ఉండాలన్నారు. అవసరం మేరకు సాంకేతికతను ఉపయోగిస్తూ దుర్వినియోగాన్ని నిరోధించాలని, ఎక్కువ సమయం సోషల్ మీడియాలో గడుపుతూ సమయాన్ని వృధా చేసుకోవద్దని, బదులుగా సబ్జెక్టు, జ్ఞానాన్ని సంపాదించుకోవడంలో దృష్టి పెట్టాలని విద్యార్థులకు ఉద్బోధించారు. ప్రపంచ దేశాలలో భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతూ ముందుకు దూసుకెళుతోందని, రాబోయే కాలంలో అత్యంత శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందన్నారు. సమాజంలో, కళాశాలలో, కుటుంబంలో అందరూ ఐక్యమత్యంగా ఉండాలని తద్వారా దేశ అభివృద్ధి వేగంగా ముందుకు సాగేందుకు తోడ్పాటునందించాలని మాజీ ఉపరాష్ట్రపతి కోరారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్, గుడివాడ, పామర్రు, కైకలూరు నియోజకవర్గాల శాసనసభ్యులు వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజా, డాక్టర్ కామినేని శ్రీనివాసరావు, మాజీ కేంద్రమంత్రి కావూరి సాంబశివరావు, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి కూన రాంజీ, కేంద్ర విజిలెన్స్ మాజీ కమిషనర్ కేవీ చౌదరి, వజ్రోత్సవ కమిటీ చైర్మన్ కే శ్రీనివాసరావు, అక్కినేని కుటుంబ సభ్యులు అక్కినేని వెంకట్, జ్యోత్స్న, కళాశాల ప్రిన్సిపల్ పి జే ఎస్ కుమార్, పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# మదర్ థెరిసా పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు







**పామర్రు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాపర్ల గ్రామంలో గల మదర్ థెరిసా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్.పుష్ప ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు పలు నృత్యాలతో ఆహుతులను ఆకట్టుకున్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు, ప్రదర్శించిన నాటికలు చూసి తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహం ప్రదర్శిస్తూ వారిని అభినందించారు. ఈ సందర్భంగా రెవరెండ్ ఫాదర్ మధుబాబు, ఫాదర్ వినోద్ లు క్రిస్మస్ కు సంబంధించి చేసిన ప్రసంగాలు పట్ల సభికులు ఆకర్షితులయ్యారు.

## గ్రామల్లో ప్రారంభమైన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే



**మొవ్వ మేజర్ న్యూస్:** మండలంలోని 16 సచివాలయాలలో గురువారం నుంచి యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను సచివాలయ సిబ్బంది ప్రారంభించారు. ఈ ఏడాది డిసెంబర్ 18వ తేది నుంచి ప్రారంభించి 2026వ సంవత్సరం జనవరి 12వతేది వరకు నిర్వహించే ఈ సర్వేలో ఆ కుటుంబ సభ్యుల యొక్క పూర్తి వివరాలను సేకరించి త్వరలో ఫ్యామిలీ బెనిఫిట్ కార్డ్ అందించనున్నట్లు అధికారులు వెల్లడించారు. 2014లో నిర్వహించిన ప్రజా సాధికారిక సర్వే మాదిరిగానే ఈ సర్వే నిర్వహించి వివరాలు పొందుపరిచి ప్రోగ్రెస్ ను సిబ్బంది ఉన్నతాధికారులకు తెలియజేస్తారు. భవిష్యత్తులో ఈ కార్డు ద్వారానే ప్రభుత్వం అమలుపరిచే సంక్షేమ పథకాలు మంజూరు చేయడానికి ఇది ఉపయోగపడుతుందని సిబ్బంది పేర్కొంటున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి బుధవారం ఎంపీడీఓ డి. సుహాసిని ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించగా డిప్యూటీ ఎంపీడీఓ ఎన్. శ్రీలక్ష్మి పర్యవేక్షణలో మండల రిసోర్స్ పర్సన్ గా శిక్షణ పొందినకాజ-2 వెల్ఫేర్ అండ్ ఎడ్యుయేషన్ అసిస్టెంట్ రాజశేఖర్ తన సహచర సిబ్బందికి శిక్షణనిచ్చారు..



# కృష్ణాజిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శిగా గోపు సత్యనారాయణ

**తెలుగుదేశం పార్టీ పటిష్టతకు, మరింత అకుంఠిత దీక్షతో చిత్తశుద్ధితో పని చేస్తా.. గోపు**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఇంతింతై, వటుడింతై అన్నట్టుగా కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ కృష్ణాజిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1985లో కానూరు గ్రామానికి చెందిన గోపు సత్యనారాయణ తెలుగుదేశం పార్టీలో 40 సంవత్సరాలుగా నిర్విరామంగా కష్టపడి పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్న సేవాభిలాషి. నియోజకవర్గంలోనే కాక, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకున్నారు. వారి సేవకు గుర్తింపుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గోపు సత్యనారాయణను టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. 1985లో టీడీపీ పార్టీలో చేరిన వెంటనే కానూరు గ్రామ పార్టీ అధ్యక్షుడిగా "గోపు" తొలి అడుగులు వేశారు. 1988లో కానూరు గ్రామ సర్పంచ్ గా, నియోజకవర్గ కమిటీ సమన్వయ సభ్యులుగా ఎన్నికయ్యారు. 1995లో రెండవసారి సర్పంచ్‌గా విజయ దుందుభి మోగించారు. 1996లో మండల పార్టీ అధ్యక్షుడుగాను, 2006వ సంవత్సరంలో టీడీపీ జిల్లా కార్యవర్గ సభ్యునిగాను, 2010 నుండి 15 వరకు రెండుసార్లు బందరు మండల పార్టీ అధ్యక్షునిగాను, ఎన్నికయ్యారు. తెలుగుదేశం పార్టీలో క్రియాశీల రాజకీయ నేతగా ఎదిగిన బహు కొద్దిమందిలో, సత్యనారాయణ ఒకరు. తాను పార్టీలో చేరినప్పటి నుండి పార్టీలు మారకుండా, తెలుగుదేశం పార్టీతోనే తాను ప్రయాణం చేయడం గొప్ప విషయం. 2013లో కానూరు స్థానం మహిళలకు కేటాయించడం వల్ల తన భార్య సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. 2016 బి 17 సంవత్సరంలో మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా విశిష్ట సేవలు అందించారు. 2019లో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 2020 సంవత్సరంలో జిల్లా తెలుగు రైతు అధ్యక్షునిగా, రైతుల సంక్షేమం కోసం పాటుపడుతూ ఇప్పటివరకు అదే పదవిలో కొనసాగుతున్నారు. ప్రస్తుతం జిల్లా ప్రధాన కార్యదర్శిగా తనను ఎంపిక చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, విద్యాశాఖ మంత్రి లోకేష్ కు, మంత్రి కొల్లు రవీంద్ర కు, ఆర్టీసీ చైర్మన్ మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణకు "గోపు" కృతజ్ఞతలు తెలిపారు. గోపు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనందుకు డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, మైనారిటీ సంక్షేమ శాఖ డైరెక్టర్ హసీం బేగ్, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పివీ ఫణికుమార్, కొనకళ్ళ బుల్లయ్య, గొర్రెపాటి గోపీచంద్ తదితరులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా "గోపు" మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పటిష్టతకు, మరింత అకుంఠిత దీక్షతో చిత్తశుద్ధితో పని చేస్తానని, తనను గుర్తించి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక చేసినందుకు, కూటమి శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999